బంగారానికి బంగారం, వెండికి వెండి, గోధుమలకు గోధుమలు, జొన్నలకు జొన్నలు, ఖర్జూరాలకు ఖర్జూరాలు, ఉప్పుకు ఉప్పు — ఏదైనా ఒక రకము వస్తువుకు బదులుగా అదే రకము వస్తువు మార్పిడి చేసుకునేటప్పుడు, (ఇచ్చే దానికి మరియు పుచ్చుకునేదానికి) సరిసమాన పరిమాణంలో, ఆ మార్పిడి ప్రత్యక్ష్యంగా తక్షణమే జరగాలి. ఒకవేళ ఈ వస్తువులు వేర్వేరు రకాలకు చెందినవి అయితే, మీకు ఇష్టమైన విధంగా అమ్ముకోవచ్చు (ఉదాహరణకు బంగారాన్ని వెండితో మార్చుకోవడం), కానీ ఆ లావాదేవీ ప్రత్యక్షంగా తక్షణమే జరగాలి

ఉబాదహ్ బిన్ సామిత్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: బంగారానికి బంగారం, వెండికి వెండి, గోధుమలకు గోధుమలు, జొన్నలకు జొన్నలు, ఖర్జూరాలకు ఖర్జూరాలు, ఉప్పుకు ఉప్పు — ఏదైనా ఒక రకము వస్తువుకు బదులుగా అదే రకము వస్తువు మార్పిడి చేసుకునేటప్పుడు, (ఇచ్చే దానికి
మరియు పుచ్చుకునేదానికి) సరిసమాన పరిమాణంలో, ఆ మార్పిడి ప్రత్యక్ష్యంగా తక్షణమే జరగాలి. ఒకవేళ ఈ వస్తువులు వేర్వేరు రకాలకు చెందినవి అయితే, మీకు ఇష్టమైన విధంగా అమ్ముకోవచ్చు (ఉదాహరణకు బంగారాన్ని వెండితో మార్చుకోవడం), కానీ ఆ లావాదేవీ ప్రత్యక్షంగా తక్షణమే జరగాలి. [صحيح] [رواه مسلم]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రిబాకు అంటే వ్యాపారానికి సంబంధించిన ఆరు వస్తువుల సరైన అమ్మకం - కొనుగోలు పద్ధతిని వివరించారు (దీని వలన ఆ లావాదేవీలో వడ్డీ ప్రమేయం ఉండదు). అవి: బంగారం, వెండి, గోధుమ, బార్లీ, ఖర్జూరం, ఉప్పు. ఒకే రకమైన వస్తువులను కొనుక్కుంటున్నప్పుడు లేదా అమ్ముతున్నప్పుడు (ఉదా: బంగారాన్ని బంగారంతో, వెండిని వెండితో...) ఈ రెండు షరతులు తప్పకుండా పాటించాలి: మొదటిది: పరమాణంలో సమానత్వం: బంగారం మరియు వెండి వంటి బరువుతో కొలిచే వస్తువుల విషయంలో — బరువులో సమానత్వం ఉండాలి. గోధుమలు, బార్లీ, ఖర్జూరాలు, ఉప్పు వంటి కొలతతో కొలిచే వస్తువుల విషయంలో — కొలతలో సమానత్వం ఉండాలి. రెండవది: అమ్మేవాడు మరియు కొనేవాడు వస్తువు మార్పిడిని తక్షణమే చేయాలి, అంటే అమ్మకం - కొనుగోలు మాట జరుగుతున్న స్థలంలో తక్షణమే (కూర్చున్న చోటనే) వస్తు మార్పిడి జరగాలి. ఒకవేళ ఈ వ్యాపార వస్తువులు భిన్నంగా ఉంటే (ఉదాహరణకు బంగారాన్ని వెండికి లేదా ఖర్జూరాలను గోధుమకు అమ్మడం), ఆ అమ్మకం ఒక షరతుతో మాత్రమే అనుమతించబడుతుంది. వస్తు మార్పిడి ఒప్పంద సమయంలోనే తక్షణం జరగాలి. అలా తక్షణం చేయకపోతే, అది నిషేధించబడిన వడ్డీ

[illegible] [illegible] [illegible] [illegible] (صلى الله عليه وسلم) [illegible] [illegible] (رضي الله عنه) [illegible].

https://sunnah.global/hadeeth/te/show/66385